రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 77. మౌనగీతం

ఈ పాప నవ్వులో - ఈ లేత పువ్వులో

నీ రూపు కదలాడె దేవా - నీవె నిండేవోయి దేవా

ఈ పూలదండలో - ఈ చిన్నిగుండెలో

ఈ కొండకోనలో - ఈ వెండిమబ్బులో

ఈ మంచుకణములో - ఈ మల్లెతావిలో

ఈ పిల్లగాలిలో - ఈ కోయిలమ్మలో

ఈ దివ్వె వెలుగులో - ఈ పూలనవ్వులో

ఈ వానజల్లులో - ఈ తేనె చిందులో

నిండిపోనీవోయి దేవా - పండి రాలెదనోయి దేవా